https://teluguislam.net



# వర్షం కొరకై నమాజ్

వర్షాలు కురవక పోవటం వలన లేక కరువు ఏర్పడినప్పుడు, వర్షాలు లేకుండా ప్రజలు నిరాశ చెందినప్పుడు, వర్షం కొరకై అల్లాహ్‌ను ప్రార్థించే విధానాన్ని **'సలాతుల్ ఇస్తిస్ఖా'** అంటారు.

ప్రవక్త ముహమ్మద్ﷺ విధానం ప్రకారం: పట్టణం లేక గ్రామం ప్రజలు పాతబట్టలు లేక చినిగిన దుస్తులు ధరించాలి. తరువాత సూర్యుడు ఉదయించిన వెంటనే పండుగ నమాజు తరహాలో పట్టణ పొలిమేరల, బహిరంగ ప్రదేశంలో సమావేశమవ్వాలి. అక్కడ ప్రసంగించుటకు మెమ్బరు కూడా ఉంచాలి. సూర్యుడు ఒకఈటె ఎత్తుకు చేరుకునప్పుడు మెమ్బరుపైకి ఎక్కి ఇలా చదవాలి:

**الْحَمْدُ لِلَّهِ رَبِّ الْعَالَمِينَ الرَّحْمَنِ الرَّحِيمِ مَلك يَوْمِ الدِّينِ لاَ إِلَهَ إِلاَّ اللَّهُ يَفْعَلُ مَا يُرِيدُ.**

**'అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్. అర్రహ్మా నిర్రహీమ్. మాలికి యవ్ మిద్దీన్.లా ఇలాహ ఇల్లల్లాహు యఫ్అలు మా యురీద్.**

**اللَّهُمَّ أَنْتَ اللَّهُ لاَ إِلَهَ إِلاَّ أَنْتَ. أَنْتَ الْغَنِىُّ وَنَحْنُ الْفُقَرَاءُ أَنْزِلْ عَلَيْنَا الْغَيْثَ وَاجْعَلْ مَا أَنْزَلْتَ لَنَا قُوَّةً وَبَلاَغًا إِلَى حِينٍ.**

**అల్లాహుమ్మ అన్తల్లాహు లా ఇలాహ ఇల్లా అన్త. అన్తల్ గనియ్యు వ నహ్నుల్ ఫుఖరావు. అన్ జిల్ అలైనల్ గైస. వజ్అల్ మా అన్‌జల్‌త లనా ఖువ్వతన్ వ బలాగన్ ఇలా హీన్'**

(అల్లాహ్ మాత్రమే స్తుతింపదగినవాడు, ఆయన సకల లోకాలకు ప్రభువు, అనంతకరుణామయుడు,అపారకృపాశీలుడు, ప్రతిఫలదినానికి యజమాని

https://teluguislam.net


అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యుడు లేడు. అతను తలచుకున్నదంతా చేయ గలడు. ఓ అల్లాహ్! నీవు ఒక్కడివే. నీవు తప్ప వేరే ఆరాధ్యుడు లేడు. నీవు నిరపేక్షాపరుడవు. మేము (నిస్సహాయులము) అసమర్థులము. మాపై వర్షాన్ని కురిపించు, ఆ వర్షం వల్ల మాకు ఒక కాలంపాటు బలాన్ని, లాభాన్ని ప్రసాదించు) (అబూదావూద్).

ఈ నమాజుకు వచ్చేవారు మరియు ఇమామ్‌గారు తమపై ఉన్న దుప్పటిని తిరగేసి కప్పుకుని ప్రార్థించాలి.

ప్రవక్త ముహమ్మద్ﷺ ఓ సారి వర్షం కోసం అల్లాహ్‌ను ప్రార్థించినపుడు తమ దుప్పటిని తిరగేసి కప్పుకున్నారు. (బుఖారీ)

తరువాత ఇమామ్ గారు మరియు నమాజుకు వచ్చిన ప్రజలు చేతులు బాగా పైకెత్తాలి. కాని చేతులు తమ తలకంటే పైకి ఎత్తకూడదు. అరచేతుల ముందు భాగాన్ని వెనక్కు తిప్పాలి.

హ్రజత్ అనస్ బిన్ మాలిక్ؓ కథనం: ‘‘ప్రవక్త ముహమ్మద్ﷺ వర్షం కోసం ప్రార్థన చేసేటప్పుడు తప్ప, మరే సందర్భంలోనూ ప్రార్థన చేసేటప్పుడు చేతులు పైకెత్తేవారు కాదు. వర్షం కోసం ప్రార్థన చేసేటప్పుడు ఆయన తన చేతుల్ని చంకలోని తెలుపుదనం కన్పించేటంతగా పైకి ఎత్తేవారు’’ (బుఖారీ).

ఖిబ్లా వైపు తిరిగి అల్లాహ్ సమక్షంలో తమ నిస్సహాయతను వెల్లడించాలి. భయభక్తితో, ఆవేదనతో, కుమిలిపోతూ అల్లాహ్‌ను వేడుకోవాలి. ఆ వేడుకునే పదాలు ఇలా ఉన్నాయి.

**اللّٰهُمَّ اسْقِنَا غَيْثًا مُغِيثًا مَرِيًّا مَرِيعًا نَافِعًا غَيْرَ ضَارٍّ عَاجِلاً غَيْرَ آجِلٍ.اللّٰهُمَّ اسْقِ**

**‘అల్లాహుమ్మస్ ఖినా గైసన్ ముగీసన్, మరియ్యన్ మరీఆ. నాఫిఅన్ గైర జార్రిన్ ఆజిలన్ గైర ఆజిలిన్. అల్లాహుమ్మస్ ఖీ**

https://teluguislam.net



**ఇబాదక వ బహాయిమక, వన్ షుర్ రహ్మతక వ అహ్యీ బలదకల్ మయ్యిత'** **عِبَادَكَ وَبَهَائِمَكَ وَانْشُرْ رَحْمَتَكَ وَأَحْيِ بَلَدَكَ الْمَيِّتَ.**

(ఓ అల్లాహ్ ఆలస్యం లేకుండా తక్షణమే లాభాన్నిచ్చే, నష్టంలేని పచ్చటి పైర్లను పచ్చగా పండించే వర్షాన్ని కురిపించు. ఓ అల్లాహ్ నీ దాసులకు, జంతువులకు నీళ్ళు ప్రసాదించు. నీ కారుణ్యాన్ని కురిపించు. మరణించిన ఈ సీమను బ్రతికించు) (అబూదావూద్).

ఆ తరువాత ఇమామ్ ప్రజల వైపు తిరిగి మెమ్బరు నుండి దిగి వారందరికి బిగ్గరగా రెండు రకాతుల నమాజ్ చేయించాలి. (అబూదావూద్)

ఈ నమాజుకై అజాన్ లేక ఇఖామత్ లేదు. ఈ నమాజులో **'ఫాతిహా సూర'** చదివిన తరువాత **'సబ్బిహిస్మా రబ్బికల్ ఆలా'** మరియు రెండవ రకాతులో **'ఫాతెహా సూర'** తరువాత **'హల్ అతాక హదీసుల్ గాషియ'** చదవాలి.